


## అడల్ట్స్ ఓన్లీ!

# నా భార్య బంగారం

**-పావురాల రాముడు**

'పరాయి స్త్రీతో శృంగారం' బహుశా ఈ ఆలోచనకే వేయి మైళ్ల దూరంలో వుండే అతి కొద్దిమందిలో ఒకడ్ని నేను.

నా భార్య నాకు బంగారం. శృంగారం అనేది నాకు అవసరం అయినంతవరకూ ఆమె వరకే పరిమితం.

ఆ రోజు నా నిగ్రహశక్తికి సవాల్ ఎదురైన రోజు.

వేసవి సెలవులని నా భార్యని, పిల్లల్ని పుట్టింట్లో దించి నేను ఉద్యోగం చేస్తున్న ఊరు వచ్చాను. ప్రయాణపు బడలికవల్ల వళ్లు తెలీకుండా ఆ రాత్రంతా నిద్రపోయిన నాకు ఉదయం లేచి తలస్నానం చేసేసరికి చాలా ఫ్రెష్‌గా, ఏక్టివ్‌గా అనిపించింది. నీట్‌గా డ్రెస్ అయి బయటకు వెళ్దామనుకుంటున్న సమయంలో కాలింగ్‌బెల్ చప్పుడయింది. బయటకు వెళ్లి చూసిన నా కళ్లు ఒక్కసారి జిగేల్‌మన్నాయి.

ఎదురుగా విశాలి.

ఆమెను ఇంత దగ్గరగా చూడడం ఇదే ప్రథమం. ఆమె మా వీధిలోనే వుంటున్న ఒక ప్రముఖ వ్యాపారస్తుని భార్య. నా భార్యకు మంచి స్నేహితురాలు. ఆమె చాలాసార్లు మా ఇంటికి వచ్చినా నేను పెద్దగా పట్టించుకోలేదు. ఆమె నిజంగా ఇంత అందగత్తె అని ఎప్పుడూ ఊహించలేదు.

''మీ మిస్సెస్ లేరా?'' అన్న ప్రశ్నకి ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాను. ఎందుకో నా వైఫ్ లేదని చెప్పి వెంటనే ఆమెను పంపించేయాలనిపించలేదు. అందుకే చిన్న అబద్ధం చెప్పాను.

''ఉంది. లోపలకు రండి'' హాల్లో ఆమెను కూర్చోమని టీవీ ఆన్‌చేసి లోపలకు వెళ్లాను. ఫ్రిజ్‌లో నుండి రెండు గ్లాసుల్లో కూల్‌డ్రింక్ కలిపి తీసుకొచ్చాను. డ్రింక్ గ్లాసు తీసుకుంటూ మళ్లీ అడిగింది–

''ఏంటీ లోపల మీ వైఫ్ అంత బిజీనా?'' సమాధానం ఇవ్వకుండా ఆమెనే చూస్తూ కూర్చున్నాను.

విశాలమైన నుదురు, ప్రేమను వర్షించే కళ్లు, వణుకుతున్న కనురెప్పలు, అణచిపెట్టి దువ్విన వత్తయిన జుట్టు, బంగారురంగులో వున్న శరీరఛాయ, ఏ పురుషుడైనా ఉలిక్కిపడి స్వప్నలోకంలో విహరించే నిండైన గుండ్రటి ఛాతీ... ఎందుకో నాలో ఒక కొత్తరకం ఫీలింగ్ వళ్లంతా ప్రవహించింది.

''ఏవండీ సమాధానం చెప్పరూ?''

''సారీ అండీ. మిమ్మల్ని బయటనుండే పంపించేయడం ఇష్టంలేక అలా చెప్పాను. నా వైఫ్ వాళ్లమ్మగారింటికి వెళ్లింది''

నేను చెప్పిన సమాధానానికి విశాలి ముఖంలో ప్రత్యేకమైన ఫీలింగ్ ఏమీ కనిపించకపోవడం నాలో ఉత్సాహాన్ని పెంచింది. ఆమె అంది–

''మావారు బిజినెస్ పనిమీద బొంబే వెళ్లారు. రేపటికి గానీ రారు. నాకు బాగా బోర్‌గా వుండి మీ ఇంటికి వచ్చాను. మీరు కూడా నా పరిస్థితుల్లోనే ఉన్నారన్నమాట''


ఆమె మాటల్లో వేరే అర్థం ఏదో అస్పష్టంగా వినిపించింది. ఆ సమయంలో వాళ్లాయన ఊళ్లో లేడని నాకు చెప్పవలసినంత అవసరం ఆమెకు లేదనిపించింది.


ఆ రోజు మా గది వాతావరణం రోజూ వుండేదే అయినా ఎందుకో కొంచెం కొత్తదనాన్ని సంతరించుకుంటోంది. నా భార్య ఇంట్లో లేదని తెలిశాక కూడా ఆమె వెళ్లకపోవడం నాలో ఒక కొత్త ప్రేరణకు నాందీ పలుకుతోంది. బహుశా ఆమెలో కూడా అదే రకమైన కోరిక రగుల్తోందని తెలుసుకోవడానికి అనుభవమున్న నాకు ఎంతో సమయం పట్టలేదు.


మౌనభాషకు ప్రత్యేకమైన సంభాషణ, సైగలూ అనవసరం. ఆమె నన్ను పూర్తిగా ఇష్టపడుతున్నట్లు గ్రహించాను. ఆ విషయాన్నే కన్‌ఫర్మ్ చేస్తున్నట్లుగా ''ఈరోజు మా ఇంటికి భోజనానికి రండి. మీ కోసం వెయిట్ చేస్తూ వుంటాను'' నా అంగీకారం కోసం ఎదురు చూడకుండా లేచి మౌనంగా వెళ్లిపోతున్న ఆమెవైపు రెప్పార్పకుండా చూస్తూ వుండిపోయాను.

సమయం రాత్రి 9 గంటలయింది.

బెడ్‌పై వెల్లకిలా పడుకుని స్లోగా తిరుగుతున్న సీలింగ్ ఫేన్‌వైపు చూస్తుంటే నా ఆలోచనలు కూడా చాలా స్పీడుగా పరుగెడుతున్నాయి. ఆమె ఫిగర్ తలచుకునేకొద్దీ






ఎమోషన్ ఎక్కువవుతోంది. తను ఈ రోజు ఆమెతో కలసి భోంచేస్తాడు. భోజనాలయ్యాక థాంక్స్ చెబుతూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని ముద్దు పెడతాడు, ఆమె చిరునవ్వు చిందిస్తూ తనలోని కోరికను రెచ్చగొడుతుంది. ఇద్దరూ తన్మయత్వంతో బెడ్ రూమ్‌లోకెళ్లి ఆనందపుటంచులను చవిచూస్తూ ...నరాల్లో విద్యుత్ ఎక్కువైంది. వళ్లు తెలీని ఎమోషన్ కట్టలు తెంచుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 'అది' పొంది తీరాలి అనుకునే క్షణాలు.

బెడ్‌పైనుంచి లేచి డోర్ ఓపెన్ చేద్దామని డోర్‌దాకా వచ్చి ఠక్కున ఆగిపోయాను.

కారణం తలుపుప్రక్కగా వున్న రిఫ్రిజిరేటర్ పైనున్న నా భార్య ఫొటో.

పెళ్లయిన కొత్తలో సింగిల్‌గా కావాలని నాచేత తీయించుకుని లామినేషన్ చేయించుకుంది. ఆ ఫోటోపై ఒక్క క్షణం దృష్టిని నిలిచింది. ఆ టైమ్‌లో ఏదో తప్పు చేయడానికి వెళుతున్న కొడుకుని వారిస్తున్న తల్లిలా వుందది. నాలో గిల్టీ ఫీలింగ్ ప్రవేశించింది. దేవతలాంటి నా భార్యకు నేను చేయబోయే పని తీరని ద్రోహం, ఆత్మవంచన అని నా మనసు పదేపదే హెచ్చరించడం మొదలుపెట్టింది.

అంతే...!

నాకు ఇందాకటి కోర్కె ఇప్పుడులేదు.

అసలు అటువంటి ఆలోచనే ఇంకో గంటవరకూ రాకపోవచ్చు. రగిలిన కోర్కెను నిద్రపుచ్చి బెడ్‌పైకి చేరిన నాకు వెంటనే నిద్ర పట్టేసింది. మర్నాడు భోజనానికి రాలేనందుకు సారీ చెబుదామని విశాలి దగ్గరకు బయలుదేరుతుండగా ఆమే మా ఇంటికి వచ్చింది. నేను మాట్లాడేలోపు ఆమే అంది.

''నిన్న రాత్రి మీరు రానందుకు చాలా థాంక్స్. రాకపోవడంవలన పెద్ద గండం గడిచింది. రాత్రి పదకొండు గంటలకు ఊరునుండి అనుకోకుండా మావారు వచ్చేశారు. బహుశా నిన్న మనకు కలిగిన క్షణికావేశానికి రెడ్‌హేండెడ్‌గా ఆయన కంటపడేవాళ్లం. నా సంసారం పాడయ్యేది. మీకూ చాలా చెడ్డ పేరొచ్చేది. మావారు వచ్చాక ఆయన వచ్చినట్టు తెలీని మీరు ఏ సమయంలోనైనా వచ్చి తలుపు బాదుతారేమోనని రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు. మీరు ఏ కారణం చేత రాత్రి డ్రాప్ అయ్యారో నాకు తెలీదు. కానీ ఆ దేవుడే మీకా ఆలోచన రప్పించి మిమ్మల్ని ఆపి వుంటారని అనుకుంటున్నాను. వుంటాను'' తలొంచుకుని స్పీడుగా చెప్పి వెళ్లిపోతున్న ఆమె నాకు కనిపించడంలేదు.

నిన్న రాత్రి మీరు రానందుకు చాలా థాంక్స్. రాకపోవడంవలన పెద్ద గండం గడిచింది. రాత్రి పదకొండు గంటలకు ఊరునుండి అనుకోకుండా మావారు వచ్చేశారు. బహుశా నిన్న మనకు కలిగిన క్షణికావేశానికి రెడ్‌హేండెడ్‌గా ఆయన కంటపడేవాళ్లం. నా సంసారం పాడయ్యేది. మీకూ చాలా చెడ్డ పేరొచ్చేది. మావారు వచ్చాక ఆయన వచ్చినట్టు తెలీని మీరు ఏ సమయంలోనైనా వచ్చి తలుపు బాదుతారేమోనని రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు.

నన్ను రాత్రి ఆపింది దేవుడు కాదు. దేవతలాంటి నా భార్య అని ఆమెతో చెప్పాలనుకున్నాను. ఫ్రిజ్‌పై వున్న నా భార్య ఫోటోకి రెండు చేతులూ జోడించి నమస్కరిస్తూ మనసులోనే అనుకున్నాను ''నా భార్య బంగారం!''

★

## A జోక్స్

**బావ**

లావుగా వున్న భార్యను శోభనం గదిలో తిడుతున్నాడు భర్త.

''ఏమిటీ! పర్వతంలా వున్నావు మరీ అలా మీదపడిపోతే నేనేం అయిపోవాలి?''

వెంటనే ఆ భార్య-''హు! నేనెన్ని సార్లు ఇలా మీద పడినా మా బావ పల్లెత్తు మాట కూడా అనలేదు తెల్సా '' అంది.

★★

**తర్వాత**

''ఇంత అర్ధరాత్రి పూట ఎవరికండీ ఫోను చేస్తున్నారు?'' అడిగింది శోభనం గదిలో భార్య.

''తర్వాత ఏం చేయాలో మా ఫ్రెండ్‌ని అడుగుదామని...'' చెప్పాడు భర్త.

**-ఆర్.ఆర్.మోహన్‌రావు**
(చింతల్)

★★

**పుస్తకం**

శోభనం గదిలో భార్య చేతిలోని పుస్తకం చూస్తూ ''ఏమిటదీ?'' అని అడిగాడు భర్త.

''కనబడ్డం లేదా? 'భర్తను తృప్తి పరచటం ఎలా?' అనే పుస్తకం'' అంటూ చూపించింది భార్య.

''దీనికన్నా ముందు అంటే పెళ్లి కాక ముందు ఇలాంటివి ఏమైనా పుస్తకాలు చదివావా?''

''ఆ..చదివాను'' అంది భార్య.

''ఏంటది?''

''పెళ్లికి ముందు సెక్స్''

**-విక్కీ** (కరీంనగర్)

★★

**చూడలేదు**

సినిమా చూసి వస్తున్నారు ఇద్దరు మిత్రులు.

''రెయిన్ సాంగ్‌లో హీరో స్టెప్స్ బాగా వేశాడు కదరా?'' అన్నాడు రవి.

''ఏమో నేనా పాటలో హీరోనసలు చూడలేదు'' చెప్పాడు గిరి.

''అయితే ఆ పాటలో హీరోయిన్ బొట్టు పెట్టుకుందా లేదా?'' అడిగాడు రవి.

''ఏమో! నేనా పాటలో హీరోయిన్ ముఖం వంక అస్సలు చూస్తే కదా? చెప్పాడు గిరి.

**-పి.వి.వి.లక్ష్మణరావు**
(గొల్లలమామిడాడ)